మంత్రి పొంగులేటికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ శివలింగయ్య

ప్రజల కోసం పనిచేయండి

- రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- జనగామలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు యశస్వినీరెడ్డి, రామచంద్రునాయక్‌లతో కలిసి అల్పాహార విందు

జనగామ, జనవరి 20 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ అధికారులు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శనివారం వరంగల్ పర్యటనకు వెళ్తూ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి జనగామలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నివాసంలో అల్పాహార విందు స్వీకరించారు. జిల్లాకు తొలిసారి వచ్చిన మంత్రులకు కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ పింకేశ్ కుమార్, డీసీపీ సీతారాం స్వాగతం పలికారు. వీరి వెంట పాలకుర్తి, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు మామిడాల యశస్వినీరెడ్డి, తేజావత్ రామచంద్రునాయక్, కాంగ్రెస్ పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, సింగారపు ఇందిర ఉన్నారు.

దుర్గామాతకు బోనాలు తీసుకెళ్తున్న ప్రజలు

కొన్నెలో దుర్గామాతకు బోనాలు

బచ్చన్నపేట, జనవరి 20 : కొన్నె గ్రామంలో దుర్గామాత ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం సాయంత్రం అన్ని వర్గాల ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అంతకుముందు గ్రామ దేవతలైన పెద్దమ్మ, ఎల్లమ్మ, మాతమ్మ, పోచమ్మ, కట్టమైసమ్మకు మహిళలు బోనాలు సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దుర్గామాతకు ఊరంతా కుటుంబ సమేతంగా బోనాలతో తరలివెళ్లి సమర్పించారు. ఇంటిల్లిపాదిని చల్లంగ చూడు తల్లీ అం టూ పూజలు చేశారు. ఆదివారం ఊరంతా వనభోజనాలకు వెళ్తారని సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ తెలిపారు.

వైభవంగా వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, జనవరి 20 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి వార కల్యాణం శనివారం ఆలయంలో ఘనంగా జరిగింది. అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. హనుమకొండకు చెందిన భక్తులు కట్టంగూరి ప్రకాశ్ రెడ్డి-సరోజ, రంజిత్‌రెడ్డి,-స్వాతి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఈవో బీ లక్ష్మీప్రసన్న, ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ డైరెక్టర్ సంగోజు లక్ష్మీమోహన్ దంపతులు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

అంజనా హోమియో క్లినిక్
★అంజనా హోమియో క్లినిక్ డా॥.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, న్యూ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్ర. సెల్: 9959638214.
NTW-323110

TO-LET
★HNK బాలసముద్రం LIC డివిజన్ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 2000 Sft. ఆఫీసెస్, కమర్షియల్, BIG Family కి కిరాయికి ఇవ్వబడును. సంప్ర: సెల్: 9908117447
NTW-323115

KUDA PLOTS FOR SALE
★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666
NTW-5684

EDUCATION
★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

శివాజీనగర్‌లో ప్రారంభానికి ముస్తాబైన జీపీ భవనం

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రామనాయని బంగ్లా నూతన గ్రామపంచాయతీ భవనం

త్వరలో ఎమ్మెల్యే శ్రీహరితో ప్రారంభిస్తాం..

మా గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పూర్తయింది. ఆధునిక హంగులతో నిర్మించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రూ.20లక్షలు మంజూరయ్యాయి. వీటితో పనులు చేపట్టడంతో శరవేగంగా పూర్తయింది. కొంతకాలం అద్దె ఇళ్లలో కొనసాగడంతో సౌకర్యవంతంగా లేకపోగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జీపీ భవనం పూర్తయినందున త్వరలోనే ఎమ్మెల్యే కడియం శ్రీహరితో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

- శివరాత్రి కొమురయ్య, శివాజీనగర్ సర్పంచ్

శరవేగంగా జీపీ భవనాల నిర్మాణం

- బీఆర్ఎస్ పాలనలోనే రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరు
- రఘునాథపల్లి మండలంలో నాలుగు భవనాలు పూర్తి
- త్వరలో ఎమ్మెల్యే 'కడియం'తో ప్రారంభం

రఘునాథపల్లి, జనవరి 20 : నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీల్లో భవన నిర్మాణాలు సైతం శరవేగంగా జరిగాయి. సరికొత్త శోభను సంతరించుకుని ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో గ్రామస్వరాజ్యమే లక్ష్యంగా గత బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రభుత్వం 500 జనాభా ఉన్న మారుమూల పల్లెలు, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చింది. రఘునాథపల్లి మండలంలో గతంలో 24గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా పల్లెలు, తండాలు జీపీలుగా మారడంతో మరో 12గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి.

నూతన జీపీలకు సొంత భవనాలు లేకపోవడంతో ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు గ్రామ పంచాయతీలకు భవన నిర్మాణం చేపట్టారు. ఒక్కో జీపీ భవన నిర్మాణానికి రూ.20లక్షల చొప్పున మంజూరు చేశారు. వీటిలో శివాజీనగర్, రామరాయినిబంగ్లా, పడమటిగూడెం గ్రామ పంచాయతీల భవనాలు పూర్తయి ప్రారంభానికి ముస్తాబవుతున్నాయి. మరికొన్ని పంచాయతీల భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

నూతన శోభను సంతరించుకున్న జీపీలు..

కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీల్లో భవన నిర్మాణాలు పూర్తి కావడంతో ఆయా గ్రామాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. గతంలో శివారు పల్లెలు, తండాలుగా ఉండగా గ్రామ పంచాయతీకి వెళ్లాలంటే నాలుగు, ఐదు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఇవి గ్రామ పంచాయతీలుగా మారడంతోపాటు బీఆర్ఎస్ హయాంలో పరిపాలన సౌలభ్యం కోసం భవన నిర్మాణాలకు నిధులు కేటాయించారు. ఫలితంగా ప్రజలకు సౌకర్యవంతంగా మారాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

26న చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

కరపత్రాలను విడుదల చేస్తున్న కమిటీ సభ్యులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 20 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ స్మారక విగ్రహాన్ని ఈ నెల 26న ఉదయం 11గంటలకు మండలంలోని తాటికొండ గ్రామంలో ఆవిష్కరిస్తున్నట్లు విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ కన్వీనర్ అక్కినపల్లి అంజయ్య, రజక సంఘం నాయకులు అక్కినపల్లి సత్తయ్య, డ్రైవర్ వెంకటయ్య తెలిపారు. విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను వారు శనివారం తాటికొండలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. అలాగే విగ్రహావిష్కరణకు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆశయ్య, జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు, కార్యదర్శి మదార్, గౌడ సంఘం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఐలోని సుధాకర్, మేకల మల్లేశం, బాలు, సిద్ధుల సుదర్శన్, ఉపసర్పంచ్ మారపాక రాములు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పొన్న శ్రీనివాస్, ఉమ్మగోని రాజు తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధిలో భాగస్వాములు కావాలి'

కన్నెబోయినగూడెంలో మాట్లాడుతున్న సర్పంచ్ హేమలత

నర్మెట, జనవరి 20 : గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సర్పంచులు నర్ర వెంకటరమణారెడ్డి, జాల శ్వేత, కంతి హేమలత అన్నారు. మండలంలోని వెల్దండ, గండిరామవరం, కన్నెబోయినగూడెంలో వార్షిక ప్రణాళిక గ్రామ సభలను సర్పంచులు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. గ్రామాల్లో పల్లె ప్రకృతివనాలు, వైకుంఠధామాలు, రైతు వేదికలు నిర్మించి పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలని నిరూపించారని వివరించారు. ఈ సంవత్సరం గ్రామానికి కావాల్సిన పనులపై ప్రభుత్వానికి నివేదిక అందించామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఈజీఎస్ ఏపీవో రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు అనిల్, గణేశ్ పాల్గొన్నారు.

సమ్మక్క జాతర వేలం ఆదాయం రూ 6.22 లక్షలు

టెండరు నిర్వహిస్తున్న జాతర కమిటీ సభ్యులు

చిల్పూరు, జనవరి 20 : వచ్చే నెల 21 నుంచి 24వ తేదీ వరకు మండల కేంద్రం శివారులో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర కోసం శనివారం జాతర కమిటీ ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించగా రూ. 6.76 లక్షల ఆదాయం సమకూరింది. దీనికి సంబంధించిన వివరాలను జాతర కమిటీ చైర్మన్ బోళ్ల రాజ్‌కుమార్ తెలిపారు. మద్యం విక్రయాలకు రూ.3.72 లక్షలు, కోళ్లకు రూ.1.65 లక్షలు, బెల్లం, కొబ్బరికాయల విక్రయ టెండర్లకు రూ.85 వేలు లభించాయని ఆయన వివరించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, పొన్నం శ్రీనివాస్, రాజారపు వీరయ్య, సట్ల లింగయ్య, పొన్నం కుమార్, దామెర రాజు, బీమగోని శేఖర్, ఎడ్ల రాజయ్య, దేవుళ్లపల్లి రాజయ్య, శివరాత్రి శేఖర్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మీరాజు

స్నేహభావానికి క్రీడలు దోహదం

నర్మెట, జనవరి 20: క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరగడంతోపాటు స్నేహభావం పెంపొందుతుందని వెల్దండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పులిగిల్ల లక్ష్మీ రాజు అన్నారు. మండలంలోని వెల్దండ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పులిగిల్ల లక్ష్మీరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం కొండ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 20 : జవహర్ నవోదయ విద్యాలయ సమితి వరంగల్ ఆధ్వర్యంలో 6వ తరగతిలో ప్రవేశానికి శనివారం శివునిపల్లి బాలుర హైస్కూల్‌లో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు ప్రవేశ పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ కే ప్రవీణ్‌కుమార్ తెలిపారు. 197మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 116మంది హాజరయ్యారని వెల్లడించారు. జిల్లా విద్యాశాఖ నుంచి ఏసీజీఈ రవికుమార్ పర్యవేక్షించారని తెలిపారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 20 : మండలంలోని చాగల్లులో పంట కాల్వ మట్టిని అనుమతులు లేకుండా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ సట్ల రాజు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం ఆయన వెల్లడించారు. చాగల్లులోని కెనాల్‌కు సంబంధించిన మట్టిని శుక్రవారం అక్రమంగా జేసీబీ, టిప్పర్, ట్రాక్టర్ వాహనాల ద్వారా తరలిస్తుండగా గ్రామస్తుల సమాచారం మేరకు ఆర్ఐ రవీందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వాహనాలను సీజ్ చేయడంతోపాటు జేసీబీ డ్రైవర్ రాజుకుమార్, ఓనర్ ఎం రవి, టిప్పర్ డ్రైవర్ బధావత్ రాజు, ఓనర్ బధావత్ కనకయ్య, ట్రాక్టర్ డ్రైవర్ కొత్త గణేశ్, ఓనర్ ఎం హరిపై కేసు నమోదు చేశామని సీఐ రాజు తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

రఘునాథపల్లి, జనవరి 20: రైలు కిందపడి ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సిరిగొండ మురళీచారి(35) బంగారు ఆభరణాల తయారీ పనులు చేస్తుంటాడు. ఏమైందో తెలియదు కానీ శనివారం గుర్తు తెలియని రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

కార్యకర్తలకు అండగా ఉంటా

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, జనవరి 20: బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. మండలంలోని శాతాపురం శివారు దుబ్బతండాలో బీఆర్ఎస్ నాయకుడు గుగులోత్ రాములు తల్లి దూలమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దూలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సుధాకర్‌రావు కూడా దూలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్, సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, మాచర్ల ఎల్లయ్య, మేడారపు సుధాకర్ పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో అడ్మిషన్లు షురూ

జనగామ, జనవరి 20 (నమస్తే తెలంగాణ) : జనగామలోని మైనారిటీ (బాలుర) రెసిడెన్షియల్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ కే కుమారస్వామి తెలిపారు. 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతిలో మైనార్టీల కు 60సీట్లు, నాన్ మైనార్టీలకు 20సీట్లు, 6వ తరగతిలో మైనార్టీలకు 29 సీట్లు, 7వ తరగతిలో 26సీట్లు, 8వ తరగతిలో 14సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. www.tmreistelanga na.cgg.gov.in మొబైల్ యాప్ ద్వారా లేదా నేరుగా పాఠశాల ను సంప్రదించి పేర్లను ఫిబ్రవరి 6లోగా నమోదు చేసుకోవాలన్నారు.

ఆదర్శ పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

లింగాలఘనపురం, జనవరి 20 : మండలంలోని ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పుష్పకుమారి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. దరఖాస్తులను ఫిబ్రవరి 22వ తేదీ లోపు అందజేయాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న ఉంటుందన్నారు. జనరల్ విద్యార్థులకు ఫీజు రూ.200, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ ఇతర విద్యార్థులకు రూ.125 ఆన్‌లైన్‌లో చెల్లించాలని ఆమె సూచించారు.

కాలం చెల్లిన విత్తనాలు నిర్వీర్యం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 20 : కోర్టు ఆదేశాల మేరకు గడువు ముగిసిన విత్తనాలు, పురుగు మందులను వ్యవసాయశాఖ అధికారులు నిర్వీర్యం చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సీఐ సట్ల రాజు శనివారం విలేకరులకు తెలిపారు. గత సంవత్సరం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ఫర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయశాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తిరుమల ఫర్టిలైజర్ షాపులో గడువు ముగిసిన విత్తనాలు, క్రిమి సంహారక మందులు లభించడంతో షాపుపై కేసు నమోదు చేసి వాటిని సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్‌తోపాటు ఇద్దరు సాక్షులతో కలిసి శనివారం శివునిపల్లి శివారులో వాటిని నిర్వీర్యం చేసినట్లు సీఐ తెలిపారు.

'సంచార పశువైద్య సేవలను వినియోగించుకోవాలి'

పాలకుర్తి, జనవరి 20: సంచార వాహనాల ద్వారా అందిస్తున్న పశు వైద్యాన్ని రైతులు వినియోగించుకుని పశు సంపదను పెంచుకోవాలని రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ భగీష్‌మిశ్రా తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పశు సంరక్షణ కార్యాలయంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నజీరుద్దీన్, ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంచార పశువైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. భగీష్‌మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో మూడు పశువైద్య సంచార వాహనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సంచార పశువైద్య సిబ్బంది భాస్కర్, భరత్, సోమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలి'

పాలకుర్తి, జనవరి 20: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని జేఏసీ నాయకులు మేడారపు సుధాకర్, గిలకత్తుల సోమశేఖర్‌గౌడ్ అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక తహసీల్దార్ వెంకటేశంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు చివరి తేదీ సమీపిస్తున్నందున పట్టభద్రులతోపాటు కొత్త ఓటర్లు నమోదుపై ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలగం అశోక్, కమ్మగాని వెంకటేశ్వర్లు, సాయిరాం, అరుణ్, సాయి పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఒకరి ఆత్మహత్య

ఖిలావరంగల్, జనవరి 20: అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వరంగల్ కాజీపేట-వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జఫర్‌గఢ్‌కు చెందిన శ్రీరాముల నరేశ్(45) ఉర్సు బీఆర్‌నగర్‌లో నివాసముంటూ సెలూన్ నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా నరేశ్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో జీవితంపై విరక్తి చెంది కాజీపేట-వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య మెడికేర్ దవాఖాన సమీపంలో శనివారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రహదారి పనులు పూర్తి చేయాలని సీపీఎం ఆందోళన

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 20 : మండలంలోని ఇప్పగూడెం నుంచి కోమటిగూడెం వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. ఈ విషయమై శనివారం వారు ఆందోళన నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి మునిగల రమేశ్ మాట్లాడుతూ ఇప్పగూడెం నుంచి రంగరాయగూడెం మీదుగా కోమటిగూడెం వరకు బీటీ రోడ్డు పనులు చేపట్టి ఆరు నెలలవుతున్నా నేటికీ పూర్తి కాలేదని ఆరోపించారు. మరోవైపు ఐదేళ్లుగా రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆరు నెలల క్రితం కల్వర్టుల నిర్మాణం కోసం కంకరపోసినా నేటికీ పనులు చేపట్టడకపోవడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారని రమేశ్ వివరించారు. వచ్చే నెలలో సమ్మక్క, సారలమ్మ జాతర ఉన్నందున వెంటనే రహదారి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడెపాక యాకయ్య, ఇప్పగూడెం, రంగరాయగూడెం, కోమటిగూడెం గ్రామాల కార్యదర్శులు గట్ల మల్లారెడ్డి, మంద ఇలిషన్, ఈదునూరి యాకయ్య, నాయకులు కత్తుల రాజు, రడపాక యాదగిరి, పిట్టల శ్రీను, పొగాకు యాదగిరి, రామగోని సతీశ్, పొలాసు కిష్టయ్య, ఎం కరుణాకర్, శాతాపురం రవి పాల్గొన్నారు.

కల్వర్టు పనులు చేపట్టాలని ఆందోళన నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి : ఆర్డీవో

తిమ్మంపేటలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న ఆర్డీవో

ఆలింపూర్‌లో ఓటరు నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్ విశాలాక్షి

జఫర్‌గఢ్, జనవరి 20 : మండలంలోని అన్ని గ్రామాల్లో 18 యేండ్లు నిండిన యువజనులు ఓటరుగా నమోదు చేసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి కోరారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం తిమ్మంపేట, తీగారం పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదును ఆయన పరిశీలించారు. రామ్మూర్తి మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ వరకు 18 యేండ్లు నిండిన యువజనులు ఓటరు గా నమోదు చేసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా సూరారం, హిమ్మత్‌నగర్, జఫర్‌గఢ్, కూనూరు, ఉప్పుగల్లు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఓటరు నమోదును తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ అనిల్‌బాబు పరిశీలించారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి కోరారు. మండలంలోని 47 పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు దరఖాస్తులు స్వీకరించారు. ఆలింపూర్, బచ్చన్నపేట, బండనాగారం గ్రామాలను తహసీల్దార్ విశాలాక్షి సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆదివారం కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని రాజవరం, చిన్నపెండ్యాల, నష్కల్, పల్లగుట్ట, క్రిష్ణాజిగూడెం గ్రామాల్లోని ఓటరు నమోదు కేంద్రాలను తహసీల్దార్ సరస్వతి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

ఈ